
IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

శనివారం | 22 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 18
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




# ముఖ్యమంత్రి సహా 172మంది శాసనసభ్యుల ప్రమాణస్వీకారం

## ప్రొటెం స్పీకర్ గా బుచ్చయ్య చౌదరి – నేటికి వాయిదా పడ్డ అమరావతీ శాసనసభ

అమరావతీ, సూర్యా వాస్తవం: శుక్రవారం మొదలైన ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభా సమావేశాలు సభ నియమనిబంధనలకు అనుగుణంగా, సంప్రదాయ పద్ధతిలో జరిగాయి. తొలి రోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి వస్తున్న క్రమంలో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఎం చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత ఏపీ అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. కౌరవ సభను గౌరవ సభగా మార్చాకే సభలో అడుగు పెడతానని 2021లో ఆయన శపథం చేశారు. తొలుత అసెంబ్లీ మెట్ల వద్ద ప్రణమిల్లారు. అనంతరం అసెంబ్లీ ద్వారం వద్ద కొబ్బరి కాయ కొట్టి లోపలికి అడుగుపెట్టారు. అసెంబ్లీలోకి అడుగుపెట్టిన సీఎం చంద్రబాబుకు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం సభలో నవ్వుతూ అడుగుపెట్టిన సీఎం సభ్యులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గౌరవ సభకు స్వాగతం అంటూ సభ్యులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణం చేయించారు. సీఎం చంద్రబాబు సభలో అడుగుపెట్టిన సమయంలో 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గౌరవ సభకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించారు. అనంతరం సభ శనివారానికి వాయిదా పడింది మిగిలిన ఎమ్మెల్యేలు నేడు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.











## పులివెందుల శాసనసభ్యుడిగా శాసన సభలో జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం




అమరావతి, జూన్ 21 (సూర్య వాస్తవం) : వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభలో ఉండకుండా ఛాంబర్కు వెళ్లిపోయారు. అంతకుముందు అసెంబ్లీ వెనుక గేటు నుంచి ప్రాంగణంలోకి జగన్ వచ్చారు. గతంలో ఆయన సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మందడం మీదుగా సభకు వచ్చేవారు. అమరావతి రైతులు నిరసన తెలుపుతారని భావించి వేరే మార్గంలో సభకు వచ్చినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చినా ఆయన లోపలికి వెళ్లలేదు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత వెళ్లారు. తన ప్రమాణస్వీకార సమయం వచ్చినపుడే సభలో అడుగు పెట్టారు.

# ప్రపంచ వ్యాప్తంగా యోగా డే ఉత్సవాలు

## శ్రీనగర్‌లో యోగాసనాలువేసిన ప్రధాని – యోగాతో ఆరోగ్యాన్ని సాధించవచ్చని వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 21 (సూర్య వాస్తవం) : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శ్రీనగర్‌లోని డాల్ సరస్సు నద ఒడ్డున యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. షేర్-ఏ-కశ్మీర్ సమావేశ కేంద్రం వద్ద ప్రధాని మోడీ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని, యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయని, యోగాతో శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయని, యోగా నేర్పే మహిళలకు పద్మ శ్రీ అవార్డు కూడా దక్కిందని మోడీ ప్రశంసించారు. భారత దేశంలో అనేక వర్సిటీలు యోగా కోర్సులు ప్రారంభించాయని, యోగా, ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతోందని, యోగా ఇవాళ కోట్ల మందికి దైనందిన కార్యక్రమంగా మారిందని కొనియాడారు. యోగా ప్రాముఖ్యతను అనేక దేశాల నేతలు తనని అడిగారని, యోగా ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతోందన్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ 7000 మందితో యోగా చేయవలసి ఉండగా వర్షం కారణంగా కార్యక్రమానికి అంతరాయం కలిగింది. కార్యక్రమాన్ని ఇండోర్ స్టేడియంకు మార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. యోగాను ప్రపంచ మంచికి శక్తివంతమైన ఏజెంట్‌గా



చూస్తోందని మోదీ తెలిపారు. యోగా మనకు జీవించడంలో సహాయపడుతుందని అన్నారు. ఇది మనలోని లోతైన భావాలతో కలుపుతుందని, మన చుట్టూ ఉన్నవారి సంక్షేమాన్ని గ్రహించడంలో యోగా సహాయపడుతుందన్నారు. నేటి

2లో

## ఐదేళ్ల అవినీతిపై విచారణ జరగాల్సిందే : ఎంపీ సీఎం రమేష్

అమరావతి, జూన్ 21 (సూర్య వాస్తవం) : ఐదేళ్లుగా ఈ అసెంబ్లీ వైపే రాలేదని.. ఇప్పుడు అతి పెద్ద విజయంతో వచ్చామని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. అసెంబ్లీ లాబీల్లో ఎంపీ సీఎం రమేష్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. మద్యం, ఇసుక మాఫియాల మీదే కాకుండా చాలా శాఖల్లో అవినీతి భారీ ఎత్తున జరిగిందన్నారు. వి ద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు, పీపీఏల్లో భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల కేటాయింపుల్లోనూ అక్రమ లావాదేవీలు చోటు చేసుకున్నాయని సీఎం రమేష్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖలో కూడా అవినీతి జరిగిందన్నారు. శాఖల వారీగా అవినీతి ఎక్కడెక్కడ జరిగిందో వెలికి తీయాలన్నారు. ఐదేళ్ల కాలంలో ఏపీలో జరిగిన అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

## సీజనల్ వ్యాధుల కట్టడిపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

అమరావతి, జూన్ 21 (సూర్య వాస్తవం) :రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులను సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నం కావడానికి తాగునీటి సరఫరాలో లోపాలే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మలేరియా సహా వివిధ రకాల అంటువ్యాధుల నివారణ, నీటి ద్వారా సంక్రమిత వ్యాధుల నియంత్రణ, సంసిద్ధతపై మంత్రులు, అధికారులతో చర్చించారు.



# రాష్ట్రంలో ఘనంగా యోగా వేడుకలు

## నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పాల్గొన్న కిషన్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 21 (సూర్య వాస్తవం) : యోగా అంటే శరీరాన్ని, మనసును కలిపే పక్రియ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాణులు ప్రకృతితో మమేకమవ్వడమే యోగా అంతరార్థమని తెలిపారు. ఇవాళ ప్రపంచమంతా యోగా వైపు చూస్తోందని చెప్పారు. యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరతాయన్నారు. ప్రధానిగా మోదీ నిర్ణయాన్ని ప్రపంచమంతా ఆచరిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. మోదీ వల్ల యోగాకు అన్ని దేశాల్లో ప్రాముఖ్యత లభించిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ నేర్చుకోవాల్సిన విద్య యోగా అని వివరించారు. హైదరాబాద్‌లోని కన్హా శాంతివనంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చినజీయర్ స్వామి పాల్గొన్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడంతో పాటు మరో పది మందితో యోగా చేసేలా కృషి చేయాలని బండి సంజయ్ పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి నిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కుని దేశవ్యాప్తంగా యమోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పలు రాష్ట్రాల్లో యోగాలో మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. బిజెపి అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రులు యోగా డేలో యోగాసస నాలు వేశారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో చిన్నారులతో పాటు పలువురు హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 నుండి ఏటా జూన్ 21న జరుపుకుంటున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం యోగా వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ యోగాసనాలు వేశారు. స్వచ్ఛంద, ఆధ్మాత్మిక సంస్థలు ఆధ్వర్యంలో పలుచోట్ల యోగా శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. యోగా విశిష్టతలు, దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్తులు, అంతస్తులు ఎన్ని ఉన్నా ప్రయోజనం లేదని సంపూర్ణ ఆరోగ్యమే ఓ వరమని మంత్రులు పలువురు చెప్పారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని... ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చని తెలిపారు. మరోవైపు పలుచోట్ల మంత్రులు, ప్రజలు యోగా వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రులందరూ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ వాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ఆసనాలు వేశారు. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ... ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను శిక్షకులు వివరించారు.

# ప్రపంచ వ్యాప్తంగా యోగా డే ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

ప్రపంచంలో యోగా అనేది ఒక విజ్ఞాన శాస్త్రమని, మనిషి మనసుపై దృష్టి పెట్టడమే దీనికి పరిష్కార మర్గామని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలు,విశ్వవిద్యాలయాలు యోగాపై పరిశోధనలను ప్రచురిస్తున్నాయి. యోగా ఇప్పుడు పరిమితం కాదు. ప్రపంచం కొత్త యోగా ఆర్థిక వ్యవస్థను చూస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు యోగాను నేర్చుకోవడానికి భారతదేశానికి వస్తున్నారని మోదీ వెల్లడించారు. ఇది యోగా టూరిజాన్ని పెంచుతోందని మోదీ తెలిపారు. ప్రస్తుతం 100కి పైగా సంస్థలు ఆయుష్ మంత్రిత్వ శాఖ యోగా బోర్డు ద్వారా ధృవీకరించ బడినందుకు సంతోషిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రమంగా యోగా చేసే వారి సంఖ్య పెరుగు తోందన్నారు. యోగ ద్వారా మనం పొందుతున్న శక్తిని అనుభూతి చెందగలమని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా దేశంలోని ప్రజలకు, ప్రపంచంలోని ప్రతి మూలలో యోగా చేస్తున్న వారికి ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. విదేశాల్లో యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని, జర్మనీలో ఇవాళ కోటిన్నర మంది నిత్యం యోగా చేస్తున్నారని, ప్రపంచ యోగా గురువుగా భారత్ మారిందన్నారు. అంతర్జాతీయ యోగా గురించి 2014లో ఐరాసలో ప్రస్తావించినప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 177 దేశాలు సమర్థించాయని గుర్తుచేశారు. అప్పటినుంచి యోగా దినోత్సవం రికార్డు సృష్టిస్తుందని అన్నారు.ఇకపోతే భారత సరిహద్దుల్లో మంచుతో ఉన్న ఎత్తైన శిఖరాల మధ్య ఆర్మీ సైనికులు యోగా డే సందర్భంగా యోగా సాధన చేశారు. అంతేకాదు మంచు మధ్య యోగా చేస్తూ సూర్య నమస్కారాలతో ఫిట్‌గా ఉండాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. దీంతోపాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో యోగా శిబిరాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా మెళకువలు నేర్చుకున్నారు. రోవైపు తూర్పు లడఖ్‌లో కూడా ఆర్మీ సైనికులు యోగా ఆసనాలు వేశారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా చేస్తూ కనిపించారు. ఈ దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేశంలోని అనేక చారిత్రక కేంద్రాల్లో మంత్రులు, పిల్లలు, మహిళలు సహా అనేక మంది పాల్గొని యోగా చేస్తున్నారు. యోగా ద్వారా శారీరక అవయవాలతో పాటు మనస్సు, మెదడు, ఆత్మకు సమతుల్యత చేకూరుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని వెల్లడించారు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత లభిస్తాయని నిపుణులు వివరించారు. మంచి ఆరోగ్యానికి... యోగా బాటలు వేస్తుందని అన్నారు. యోగాతో శాంతివస్తుందని మహర్షులు, ఆచార్యులు చెప్పారన్నారు. యోగాతో ప్రపంచానికి శాంతి లభిస్తుందన్నారు. యోగా మనల్ని బలవంతులుగా చేస్తుందన్నారు. ఆరోగ్యం, శాంతి, సంతోషానికి సూచిక యోగా అని అన్నారు. కొన్నేళ్ల క్రితం అయితే ఆధ్యాత్మిక కేంద్రాల్లోనే యోగా కనిపించేదని, కానీ ప్రస్తుతం ప్రపంచం నలుమూలలా విస్తరించిందన్నారు.

# జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు డయేరియా నియంత్రణపై రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం

## -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్



అమరావతి,జూన్ 21 (సూర్య వాస్తవం) : డయేరియా నియంత్రణ,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండు మాసాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్నినిర్వహించనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులు,జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాధి నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని పంచాయితీ రాజ్,ఆర్డబ్ల్యుఎస్,వైద్య ఆరోగ్య,మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గత నాలుగు నెలల కాలంలో గుంటూరు,విజయవాడ, కాకినాడ,జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాల్లో డయేరియా వ్యాధి ప్రబలి అనేక మంది ఆనారోగ్యం పాలై ఆసుపత్రిల్లో చేరారని ఫిబ్రవరిలో ఒక వ్యక్తి డయేరియాతో చనిపోయారని తెలిపారు.అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్రంలో 217 తాగునీటి సోర్సుల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించగా వాటర్ కంటామినేషన్ ఉన్నట్టు పరీక్షల్లో తేలిందని ఆయా వాటర్ సోర్సుల్లో వెంటనే నీటి కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పంచాయితీరాజ్,ఆర్ డబ్ల్యుఎస్,మున్సిపల్ శాఖల అధికారులను సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.అలాగే వివిధ డ్రైన్ల గుండా వెళ్ళే తాగునీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని,ఒహెచ్ఎస్ఆర్‌లను కూడా పూర్తిగా తనిఖీ చేసి లీకేజీలను నియంత్రించాలని చెప్పారు.గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని,ఎఎన్ఎం అంగన్ వాడీ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రతపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ఈసమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి.కృష్ణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నీటి నాణ్యత పరీక్షలను పెద్దఎత్తున నిర్వహించాలని,నూరు శాతం మంచినీటి సోర్సులను తనిఖీ చేయాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.మంచినీటి పైపులైన్ల మరమ్మత్తులు,లీకేజీల నియంత్రణకు తీసుకున్నచర్యలపై ఆర్డబ్ల్యుఎస్,మున్సిపల్,పంచాయితీ రాజ్ శాఖల నుండి నివేదికలు స్వీకరించి ఎక్కడా డయేరియా వ్యాధి ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జూలై 1 నుండి ఆగష్టు 31 వరకూ రెండు నెలల పాటు నిర్వహించే డయేరియా నియంత్రణ ప్రచార కార్యక్రమాన్నిఐదేళ్ళ లోపు చిన్నారులు ఎవరూ డయేరియాతో చనిపోకూడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈకార్యక్రమాన్నిచేపట్టిందని కృష్ణబాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత,చేతులను సుభ్రంగా ఉంచుకోవడం, వ్యర్థాల సక్రమ నిర్వహణ,సురక్షిత తాగునీరు, ఫంక్షనల్ టాయిలెట్సుపై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ ట్యాబ్లెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాల్సిఉంటుందన్నారు.అదే విధంగా రోటావైరస్,మీజిల్స్ ఇంజక్సన్లు వేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ యాక్సన్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత శాఖల భాగస్వామ్యం తోపాటు వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఈప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సి ఉంటుందని చెప్పారు.జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ల నేతృత్వంలో సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పెషల్ సిఎస్ కృష్ణబాబు కలక్టర్లకు సూచించారు. ఈప్రచార అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఈనెల 22 లోపు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇంటర్ సెక్టోరల్ టాస్కు ఫోర్సు కమిటీని ఏర్పాటు చేసి ఓఆర్ఎస్,జింక్,ఐవి ఫ్లూఇడ్స్ సరిపడిన స్టాకు అందుబాటులో ఉంచాల్సి ఉంటుందని స్పెషల్ సిఎస్.కృష్ణబాబు తెలిపారు.ఈనెల 24లోపు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్తు అండ్ వెల్నెస్ ఐదేళ్ళ లోపు చిన్నారులను గుర్తించడం చేయాలని ఈనెల 24 నుండి 30 వ తేదీ లోపు విలేజి,వార్డు సచివాలయాలు,విలేజ్ హెల్తు క్లినిక్,పిహెచ్సి,యుహెచ్సి మరియు జిల్లా స్థాయి మైక్రో ప్లాన్ రూపొందించుకుని ఏఆర్ఎస్,జింక్ కార్నర్,కమ్యునికేషన్ స్ట్రాటజీ మానిటరింగ్ మెకానిజాన్ని రూపొందించుకోవాల్సి ఉం టుందని చెప్పారు.అలాగే డయేరియా నియంత్రణపై ఈనెల 24 నుండి 30 వరకు గ్రామ,వార్డు సచివాలయాలు,విలేజ్ హెల్తు క్లినిక్లు,పిహెచ్సి,జిల్లా స్థాయిలో అందరు స్టేక్ హెూల్డర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని స్పెషల్ సిఎస్ కృష్ణ బాబు తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వివిధ పట్టణ ప్రాంతాల్లో డయేరియా నియంత్రణకు సంబంధించి మున్సిపల్ కమీషనర్ల బాధ్యులను చేయాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.

# ఐదేళ్లలో 45 పరీక్షా పేపర్లు లీక్ - కేంద్రంపై మండిపడ్డ ప్రియాంక



న్యూఢిల్లీ జూన్ 21 (సూర్య వాస్తవం) : పేపర్ లీకేజీల వ్యవహారం దేశాన్ని కుదిపేస్తున్న వేళ.. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ విరుచుకుపడ్డారు. భాజపా హయాంలో ఇది జాతీయ సమస్య అయిపోయిందని.. కోట్లాది మంది యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. యూజీసీ-నెట్ రద్దు, నీట్ పరీక్షలో అవకతవకలను ప్రస్తావించిన ఆమె కేంద్ర తీరుపై మండిపడ్డారు.“గడిచిన ఐదేళ్లలో దేశంలో 43 నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. భాజపా పాలనలో పేపర్ లీకేజీలు జాతీయ సమస్యగా మారాయి. కోట్లాది మంది యువత భవిష్యత్తును భాజపా నాశనం చేసింది. ప్రపంచంలో అత్యంత యువ దేశం మనది. యువత జనాభా అత్యధికం. యువతకు నైపుణ్యాలు, సమర్థులుగా చేసేందుకు బదులు ప్రభుత్వం వారిని బలహీనులుగా మారుస్తోంది”అని ప్రియాంక గాంధీ విమర్శించారు.“కోట్లాదిమంది ప్రతిభావంతమైన విద్యార్థులు వివిధ పరీక్షల కోసం రాత్రి, పగలు కష్టపడుతుండగా.. వారి తల్లిదండ్రులు అన్నీ త్యాగం చేసి వారికోసమే బతుకుతున్నారు. నియామకాల కోసం విద్యార్థులు ఏళ్లపాటు వేచిచూడాల్సి వస్తోంది. చివరకు పరీక్షల్లో అవకతవకలతో వారి శ్రమంతా వృథా అవుతోంది” అని ప్రియాంక అన్నారు. భాజపా అవినీతి దేశాన్ని బలహీన పరుస్తోందని దుయ్యబట్టారు.

# ఎమ్మెల్యే శ్యాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన మండల టిడిపి నాయకులు

తుగ్గలి:జూన్ 21 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శుక్రవారం రోజున అట్టహాసంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కే.ఈ శ్యాం బాబుకు తుగ్గలి మండల టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,తుగ్గలి నాగేంద్ర, ఉప్పర్లపల్లి అప్పా వేణు,నీలా ప్రసాద్, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ, జొన్నగిరి సర్పంచ్ ఓబులేషు,మిద్దె వెంకటేష్,మిద్దె రవి,సంఘాల కృష్ణ, పెండేకల్ బర్మా వీరేష్,పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి,కొత్తూరు శివరాముడు, చక్రపాణి,వెంకటపతి,చెన్నంపల్లి సత్తార్, కడవకుంట్ల మాజీ సర్పంచ్ పకీరప్ప, బొందిమడుగుల సర్పంచ్ చౌడప్ప,గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్,బత్తిన కిరణ్,శభాష్ పురం మోహన్, సోమశేఖర్ తదితర టిడిపి నాయకులు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గం.. యోగా

## – వైద్య విద్యా శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్



అమరావతి,జూన్ 21 (సూర్య వాస్తవం) : మన ఘన వారసత్వ సంపద యోగా ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంజీరోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్.. అనకాపల్లి నుంచి ఎన్నికైన ఎంపీ సీఎం రమేష్‌బీ తిరువూరు, ఎచ్చెర్ల శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, ఎన్.ఈశ్వరరావుబీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్‌బీ ఆయుష్ కమిషనర్ డా. ఎస్‌బీ రాజేంద్రకుమర్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో డా. జి.లక్ష్మీశ, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు శరీరం, మనసు దృఢంగా, శక్తిమంతంగా ఉండాలంటారు స్వామి వివేకానంద. శరీరంతో పాటు మనసు శక్తిమంతం కావాలంటే అందుకు ఏకైక మార్గం యోగా అని పేర్కొన్నారు. ఈ ఏడాది యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని.. తొలుత మనల్ని మనం యోగా ద్వారా శరీరాన్ని, మనసును సంస్కరించుకొని తర్వాత సామాజిక శ్రేయస్సుకు కృషిచేయాలన్న గొప్ప సందేశం ఇందులో ఉ ందన్నారు. గౌరవ ప్రధాని దార్శనికతతో యోగాను విశ్వవ్యాప్తం చేశారని.. మన భారతీయ విశిష్ట సంపద ఫలాలు అందరికీ అందించాలనే భావనతో ఆయన చేసిన కృషి వల్ల నేడు 175కు పైగా దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని.. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమన్నారు. యోగా, ధ్యానం అనేవి ప్రకృతితో మమేకమై మానసిక వికాసానికి తోడ్పడే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. ఆరోగ్యపర, ఒత్తిడి సవాళ్లను ఎదుర్కొనేందుకు ముఖ్యంగా యువత యోగాసనాలను ఆచరించాలని సూచించారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.com వాస్తవం
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

## జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్



జగ్గయ్యపేట,సూర్యా వాస్తవం: జగ్గయ్యపేట నియోజకవర్గంలో గత రెండు రోజులుగా వస్తున్నటువంటి డయేరియా కేసులతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా ఈరోజు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తో కలిసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు పేషంట్లను చూసి వారి యొక్క వివరాలు తెలుసుకోనగా ఎక్కువ శాతం షేర్ మహమ్మద్ పేట, మక్కపేట, చిట్యాల, దేచుపాలెం, మంగొల్లు, బుదవాడ, అనుమంచిపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన వారిని గ్రహించడం జరిగింది. సమస్య ప్రస్తుతానికి మంచినీరు వలన, వాతావరణ మార్పు వలన లేక వైరలా అని ఒక అంచనా వేస్తున్నారు. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ కేవలం కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వాడాలని బయట ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకుండా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటే మాత్రమే ఈ మహమ్మారిని పారద్రోల గలమని అదేవిధంగా ప్రతి ఒక్క పేషెంట్ కి ప్రభుత్వం కచ్చితంగా మెరుగైన వైద్యాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. అనంతరం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో త్రాగునీటి అవసరాల కొరకు ఉపయోగించే బావిని చూసి దానిలో ఉన్నటువంటి నీటిని అధికారులు టెస్టింగ్ కు పంపడం జరిగింది. ఆ యొక్క టెస్ట్ వివరాలు వచ్చిన తర్వాత ఒక నిర్ధారణకు రావడం జరుగుతుందని అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కువ ప్రజలు వాడేటువంటి నీటిని కూడా టెస్ట్ చేసి పూర్తి సమాచారం ఇస్తామని అధికారులు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం





కాకర్ల, సూర్యా వాస్తవం: కాకర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా అమృత్సరోవర్ ట్యాంక్ ఒడ్డున గ్రామ ప్రజలందరూ యోగాసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ సుంకర. కృష్ణ మోహన్ , గ్రామ సర్పంచ్ తాళ్లూరి. రాధారుక్మిణి , గ్రామ పెద్దలు సగ్గుర్తి. బోసు పంచాయితీ కార్యదర్శి రాయల.రమేష్, ఉపాధి హామీ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణానది మూలపాడు నది పరివాహ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ దాడులు



ఇబ్రహీంపట్నం,సూర్యా వాస్తవం: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్. ఇబ్రహీంపట్నం స్టేషన్కు తరలింపు.. కేసు నమోదు దర్యాప్తు.కృష్ణానది మూలపాడు నదీ పరివాహ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూలపాడు గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీలోకి డైనమిక్ ఆఫీసర్




అమరావతీ, సూర్యా వాస్తవం: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోసం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా కేరళలోని త్రిసూర్ జిల్లా కలెక్టర్ కృష్ణతేజ రానున్నారు.పరిపాలనలో తనదైన మార్క్ చూపించాలను కుంటున్న పవన్ కళ్యాణ్.. ఏరికోరి కృష్ణతేజను నియమించుకుంటున్నారు. కృష్ణతేజను డిప్యుటేషన్పై పంపాలని చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. కాగా, 2015 బ్యాచ్కు చెందిన కృష్ణతేజది పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందివారు.

## సీఎం చంద్రబాబుకు బీజేపీ కీలక వినతులు



అమరావతీ, సూర్యా వాస్తవం: సీఎం చంద్రబాబుకు బీజేపీ కీలక వినతులు సమర్పించింది. వినతులతో కూడిన లేఖను బీజేపీ చీఫ్ పురందేశ్వరి.. చంద్రబాబుకు పంపారు. ఇందులో వైసీపీ హయాంలో జరిగిన మద్యం, ఇసుక మాఫియాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇసుక తవ్వకాలకు డిజిటల్ చెల్లింపులు జరిగేలా చూడాలని, బీజేపీ రాష్ట్ర కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## ఢిల్లీలో జరిగే ట్రైనింగ్ నీడ్ శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న




ఇబ్రహీంపట్నం, సూర్యా వాస్తవం: ఢిల్లీలోని నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేశన్ నందు జరిగిన ట్రైనింగ్ నీడ్ అసిస్టెంట్ శిక్షణ తరగతులకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన ఇబ్ర హీం పట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న, పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అదేశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో తెలుసుకున్న ప్రతి విషయం అభివృద్ధికి దోహద పడేవిధంగా ఉన్నాయని, ఇంతటి కార్యక్రమానికి నాపై నమ్మకంతో నన్ను ఇక్కడికి పంపించినందుకు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అమరావతికి కేంద్రం తీపికబురు

అమరావతీ,సూర్యా వాస్తవం: అమరావతికి కేంద్రం తీపికబురు అమరావతికి కేంద్రం తీపికబురు చెప్పింది. ఎర్రుపాలెం - అమరావతి-నంబూరుకు 56.53 కి.మీ. రైల్వే లైన్ కోసం భూసేకరణకు రైల్వే శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. కొత్త లైన్లో పెద్దాపురం, చిన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరులో 9 స్టేషన్లు నిర్మిస్తారు. వీటికి అమరావతి ప్రధాన స్టేషన్గా ఉండనుంది. కొత్తపేట-వడ్డమాను మధ్య కృష్ణానదిపై 3 కి.మీ. వంతెన నిర్మిస్తారు. ఇందు కోసం రూ.2,600 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.



## దేవుడు జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ రూపేణా -8వ సారి ఓ నెగిటివ్ రక్తదానం చేసిన భీమవరం యువకుడు బోనగిరి రాంబాబు



జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం : వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామానికి చెందిన మహిళకి డెలివరీ కోసం రక్తం తక్కువగా ఉండటంతో జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు. బ్లడ్ కోసం మహిళ కుటుంబ సభ్యులు బెల్లంకొండ గోపి ని సంప్రదించగా, భీమవరం గ్రామ యువకుడు, తన తమ్ముడైన బోనగిరి రాంబాబుకి ఫోన్ చేసి రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశాడు. రాంబాబు జగ్గయ్యపేట హాస్పిటల్ కి వెళ్లి 8 వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. రక్తదాతల కోసం జర్నలిస్టులు గోళ్ల శ్రీనివాస్, యలదండి శ్రీనివాసరావు, అల్లి రవిచంద్, కాకరపర్తి రమేష్, కాకరపర్తి సోమేశ్వరరావు, శ్రీరామ్ సింగ్ లు ప్రయత్నం చేశారు. కావునా మనం కూడా వీరిలా రక్తదానం చేద్దాం-ప్రాణదాతలమవుదాం.

## జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన డి.యం.హెచ్.ఓ., డా. సుహాసిని



జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం : జగ్గయ్యపేట పట్టణంలో డయోరియా కేసులు నమోదు కావడంతో ప్రభుత్వ వైద్యశాలను యన్.టి.ఆర్ జిల్లా డియంహెచ్ఓ డా. సుహాసిని ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ, నియోజకవర్గ గ్రామాలలో కొన్ని ప్రాంతాలలో ఒక్కటి, రెండు డయోరియా కేసులు నమోదు అవుతున్నాయని ఆమె తెలియజేశారు. ఈ కేసులలో పానిపూరి, బయట హెూటల్స్ లలో చికెన్ బిర్యానీలు, తినుబండారాలు తిన్నడం మూలానా మరియు కొన్ని ప్రాంతాలలో త్రాగునీరు కలుషితం అవ్వడం, ఉష్ణోగ్రతల తేడాలు రావడం మూలానా వాంతులు, విరోచనాలతో డయోరియా కేసులు నమోదు అవుతున్నాయని ఆమె తెలియజేశారు. ప్రజలు త్రాగునీరుని కాచి చల్లార్చిన నీటినే త్రాగునీరుగా వాడుకోవాలని, బయట తినుబండారాలను పూర్తిగా వదిలేసి, ఇంట్లో వండుకున్న వంటలను తిన్నాలని ఆమె అన్నారు. ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ని సంప్రదించి, డాక్టర్ సూచలన మేర వైద్యం తీసుకోవాలని ఆమె తెలియజేసారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు డయోరియా నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ మరియు బూచవరం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో యోగా డే



వినన్నపేట , సూర్యా వాస్తవం: విసన్నపేట సత్తుపల్లి రోడ్లో సత్యవాణి క్లినిక్ నందు విస్సన్నపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యల పరిశీలన



తిరువూరు, సూర్యా వాస్తవం: విసన్నపేట దలితవడలో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న నెక్కళ్లపు శ్రీనివాస రావు డాబాశ్రీను మరియు తెలుగుదేశం కార్యకర్తలు శుక్రవారం. జిసిబి తో పూడిక తీసి 6"పైప్ లైన్ దాదాపు రెండొందల అడుగోలు వేయటానికి పురమాయించడం జరిగింది . ఈసందర్భంగా దళితవాడ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





కుప్పం జూన్ 21 సూర్య వాస్తవం : 25, 26 తేదీలలో కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేయనున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై చిత్తూరు జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ శుక్రవారం కుప్పం టిడిపి నేతలు, అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇంకా సీఎం పర్యటన ఏర్పాట్ల షెడ్యూలు విడుదల కాలేదు. అయితే ముందస్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటించనున్న ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెసి పి.శ్రీనివాసులు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పి ఎస్ మునిరత్నం, ఇతర నేతలు అధికారులు పాల్గొన్నారు.

## డీజీపీ తిరుమలరావు కలిసిన మాజీ ఎస్పీ షేక్షావలి



గుంతకల్లు ప్రతినిధి సూర్యా న్యూస్ : డీజీపీగా రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన టువంటి తిరుమల రావును. శుక్రవారం మర్యాదపూర్వకంగా మాజీ ఎస్పీ షేక్షావలి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు అనంతరం డీజీపీ తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటినుండి ఎక్కడైనా శాంతి భద్రత లోపిస్తే మీలాంటి మాజీ ఎస్పీలు పోలీస్ సిబ్బంది వారు చికట్టుగా పనిచేసే మాకు తెలియజేస్తే అంతగా ఉండేటట్టు చూస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్.తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్‌కు కోదండరామ్ నివాళి

హైదరాబాద్,జూన్ 21 (సూర్య వాస్తవం) : ఆచార్య జయశంకర్ సార్‌కు టీజేఏసీ చైర్మన్ కోదండరాం నివాళి అర్పించారు. ప్రత్యేక రాష్ట్రం అందరి జీవితాల్లో వెలుగు నింపుతుందని ఆశించామని... అయితే కలలు మాత్రం నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో తెలంగాణ ఆకాంక్షలను తుంగగలో తొక్కారని అన్నారు.జయశంకర్ సార్ కలలు కన్న తెలంగాణ సాకారం కాలేదన్నారు. ప్రొఫెసర్ జయశం కర్‌కు ఆయననివాళి అర్పించారు. కాంట్రాక్టుల్లో అవినీతి తారాస్థాయికి చెరిపోయిందని వెల్లడించారు. ప్రజలు చైతన్యవంతమైతేనే సమాజం బాగుపడుతుం దన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన యువత సహా రాష్ట్ర ప్రజలంతా అసంతృప్తితో ఉన్నారని అన్నారు.వ్యవసాయంతో నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలిచేలా ముందుకు వస్తోందని అన్నారు.

## గార్మెంట్ రంగంలో వెనకబడి ఉన్నాం

### కేంద్ర విధానాలే కారణమన్న ఎమ్మెల్యే

జగిత్యాల,జూన్ 21 (సూర్య వాస్తవం): పత్తిని పండించడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నా గార్మెంట్ తయారీ రంగంలో వెనకబడి ఉన్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని అన్నారు. చిన్న దేశమైన బంగ్లాదేశ్ 10 శాతం, చైనా 38 శాతం గార్మెంట్ తయారీ రంగంలో ముందున్నాయని మంత్రి చెప్పారు. ఈ పరిస్థితి మారాలన్నారు. స్థానికంగా దుస్తులను తయారు చేయడం వల్ల ఇతర దేశాలతో పోటీ పడాలని ఆయన సూచించారు. తద్వారా స్థానికులకు, ఈ రంగంలో ఉన్నవారికి మంచి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. మనదగ్గర పండుతున్న పత్తితో దేశంలో నంబర్ వన్ స్థానాన్ని అక్రమించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలు భివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమని గుర్తించిన కెసిఆర్ అనేక కార్యక్రమాలతో దారి చూపారాని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యమని చాటారని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో 14 ఏళ్లు శాంతియుత పోరాటం చేసి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ అన్నారు.

## నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని మోడీ స్పందించకపోవడం విచారకరం

### –టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

కోరుట్ల, జూన్ 21 (సూర్య వాస్తవం): నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరమనీ, తక్షణమే సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలో శుక్రవారం విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మెడికల్ అడ్మిషన్ల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు ఇప్పటివరకూ నోరు విప్పకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఎద్దేవా చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకోని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరగడం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ అంశాలు విద్యార్థులను తీవ్రంగా కలవర పెడుతున్నాయన్నారు. నీట్ పరీక్ష వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### –జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌లలో యోగా నిర్వహణ

జగిత్యాల,జూన్ 21 (సూర్య వాస్తవం): పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక విరుపక్షీ గార్డన్ తోపాటు,అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా విరుపక్షీ గార్డన్ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిఎస్పీలు రఘు చందర్, రవీందర్ కుమార్,రంగా రెడ్డి పాల్గొని మాట్లాడారు. యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. పోలీసు శాఖ అనేది చురుకుదనానికి, శారీరక పటుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. యోగ వల్ల అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉ0డవచ్చని , పోలీసులు ఆరోగ్యము, చురుకుదనంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా వత్తిడి ని జయించి ఆరోగ్యంగా ఉండవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమలో డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్,రంగారెడ్డి, డిసిఆర్బీ, ఎస్బీ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ,సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,ఆర్ఐ లు జనీమియా,రామకృష్ణ, వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల గౌరవానికి భంగం కలిగించొద్దు

### –పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట జూన్ 21 (సూర్య వాస్తవం): కమిషనర్ కార్యాలయంలో రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి ఒక్కరిని గౌరవించాలని తెలిపారు. ఫిర్యాదుదారులు నేరుగా రిసెప్షనిస్టు దగ్గరికి వస్తారని మీరు ప్రవర్తించే తీరు చాలా ముఖ్యమని తెలిపారు. రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రజల ఫిర్యాదుల పట్ల పోలీసులు బాద్యతాయుతముగా వ్యవహరించి, చట్ట పరనీగా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని, ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను నేరుగా స్వీకరించాలి, దరఖాస్తు స్వీకరించేటప్పుడు ప్రతి దరఖాస్తులో నేరము జరిగిన తీరును గురించి ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు, ఎలా జరిగింది, ఎందుకోసము జరిగినది. అనే విషయాలను ఖచ్చితంగా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత రిసెప్షనిస్ట్ దేనని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిర్యాదిదారులని చూసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారి సమస్య తీరుతుందని వారికీ భరోసా కల్పించి వారితో మాట్లాడి వారికి వీలైనంత తొందరగా న్యాయం చేయాలని సూచించారు. రిసెప్షనిస్ట్ ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. వెంటనే సిసటి.యన్.యస్ ప్రాజెక్టు ద్వారా పిటిషన్ మేనేజ్మెంట్ లో ఆన్ లైన్ ఎంటర్ చేయలని పిటిషన్ మరియు ఎంక్వయిరీ రిపోర్ట్ స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. క్రమశిక్షణ సమయపాలన వృత్తిపట్ల నిబద్ధత విధేయత కలిగి ఉండవలెను మరియు నీట్ యూనిఫాంలో ఎల్లప్పుడూ చురుకుగా ఉండాలన్నారు. బాధ్యతలు నిర్వహించడంలో నిజాయితీ పారదర్శకత జవాబుదారిగా ఉండాలన్నారు. రిసెప్షన్ వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ , విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. నిజాయితీగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సిబ్బంది అధికారులు వారి యొక్క ఉత్తమ పనితీరును బట్టి ప్రతినెల రివార్డులు అందజేస్తామని కమిషనర్ తెలిపారు.

## ఆచార్య జయశంకర్ స్ఫూర్తి ఆదర్శం

హైదరాబాద్ జూన్ 21 (సూర్య వాస్తవం) : తెలంగాణ కోసం జరిగిన మహోద్యమంలో ఆచార్య జయశంకర్ ఆద్యంతం అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆశలే శ్వాసగా ఆయన జీవితం గడిపారని అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటం వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ భవన్‌లో మాజీమంత్రులు జగదీశ్ రెడ్డి తదితరులు జయశంకర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలోనే తెలంగాణ ప్రాంతానికి జరగనున్న అన్యాయంపై ఆచార్య జయశంకర్ మాట్లాడారని చెప్పారు. జీవితాంతం తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం, వివక్షపై తెలంగాణ ప్రజలను జాగృతం చేశారన్నారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ఆయన స్ఫూర్తితోనే కెసిఆర్ కృషి చేసారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వరంగల్‌లో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం జయశంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సార్ చూపిన బాటలో పయనిస్తామన్నారు.

## తిరుపతి - శ్రీశైలం ఆధ్యాత్మిక వైష్ణవ, శైవ క్షేత్రాల కారిడార్ ఏర్పాటు చేయాలి: బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ఆళ్లగడ్డ జూన్ 21 (సూర్య వాస్తవం) : నల్లమల అరణ్యంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో బైరెడ్డికి అధికారులు స్వాగతం పలికి ఎగువ అహోబిలంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మూలవిరాట్ కు, దిగువ అహోబిలంలో ఉత్సవ మూర్తులను బైరెడ్డి దర్శనం చేసుకున్నారు, ఆలయ పూజారులు బైరెడ్డిని శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదం అందించి ఆశీర్వదించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి - శ్రీశైలం పుణ్యక్షేత్రాలను కలుపుతూ నల్లమల ప్రకృతి అందాలను ఆశ్వాధించేలా వైష్టవ, శైవ క్షేత్రాల దర్శనం కారిడార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని కోరారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా తన కూతురు ఆతీ. బైరెడ్డి శబరి విజయం సాధించడంతో అహోబిలంలో స్వామి అమ్మ వార్లను దర్శనం చేసుకొని మొక్కలు తీర్చుకున్నామని, ఓఖ శబరితో ఈ పుణ్యక్షేత్రాల కారిధార్ కు కృషి చేస్తామన్నారు.

## ఏరువాక రైతు మహోత్సవం

పెంటపాడు సూర్య వాస్తవం : దేశానికి అన్నం పెట్టే రైతు సుభిక్షంగా ఉంటేనే, దేశం బాగుంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. రైతాంగం తొలకరి వర్షం పడిన తర్వాత వ్యవసాయానికి శ్రీకారం చుట్టే ఏరువాక కార్యక్రమంలో వ్యవసాయానికి రైతు ఉపయోగించే పనిముట్లను పసుపు,కుంకుమ,పూలతో అలంకరించి శుక్రవారం పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో ఏరువాక నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు సబ్సిడీ ధరకు ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు జరిపి,రైతు కళ్ళల్లో వెలుగు నింపాలని రైతు లేకపోతే మానవ మనుగడ లేదని రైతే రాజు అయితే దేశానికి వెన్నెముక అని అంటున్న ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు దుస్థితి నివారించాలని భీమారావు కోరారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి ఆనంద్ మాట్లాడుతూ రైతులకు పంట రుణాలు సకాలంలో అందించాలని ప్రతి ఎకరా సాగుకు నిరంధించాలని డ్రైనేజీలలో పూడిక పంట కాలువలు గుర్రపు డెక్క తొలగించాలని ఎకరాకు 20 వేల రూపాయలు తక్షణ సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు,తెలుగు రైతు సంఘం మండల అధ్యక్షులు బుద్ధన ధనరాజు, టిఎన్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి నాగరాజు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంకా అప్పారావు, ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శి ఎం.లక్ష్మీపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి, గ్రామ రెవెన్యూ అధికారి ఎన్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




పూతలపట్టు, సూర్య ,వాస్తవ: పూతలపట్టు పంచాయితీ, జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసన్న కుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగాకు గుర్తింపుగా ఒక రోజు దీనిని 2014 లో ఐక్యరాజ్యసమితి ఆమోదించిందిదని, ప్రపంచవ్యాప్తంగా జూన్ 21వ తేదీ జరుపుకుంటున్నారన్నారు.మానసిక క్షేమం, ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఈ అవగాహన అభ్యాసాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం చాలా మంచిదన్నారు. ఐక్యరాజ్యసమితి ద్వారా ముఖ్యమైనదిగా పరిగణింపబడిందన్నారు. అలాగే జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథరెడ్డి, పిఈటి ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులకు వివిధ ఆసనాలను నేర్పుతూ, వారి దగ్గర చేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, కృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో వేలాది మందితో దేశభక్తి ర్యాలీ



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా శుక్రవారం జమ్మూకాశ్మీర్ లోని అనంతనాగ్ లో ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో వేలాది మందితో దేశభక్తి ర్యాలీ నిర్వహించి మార్తాండ సూర్య దేవాలయంలో జరిగిన సామూహిక ఓంకార ఉచ్చరణ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా సంస్థ అధ్యక్షురాలు దేవకీ మాతాశ్రీ పాల్గొని ఆరోగ్య భారత్ నిర్మానానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన యోగా ఉత్సవం స్ఫూర్తితో ప్రతి రోజు ప్రజలు ఓంకార ఉచ్చారణ చేసి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని ఆయన కోరారు.

## కొవ్వూరు బాలచంద్రా రెడ్డి మృతికి సంతాపం



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రముఖ బిజెపి నాయకుడు కొవ్వూరు బాలచంద్రారెడ్డి మరణం ప్రొద్దుటూరుకు ఎంతో తీరని లోటని కడప జిల్లా ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం సంతాపం తెలియజేశారు. బాలచంద్రా రెడ్డి గతంలో ప్రొద్దుటూరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని ఆయన కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

# చంద్రబాబుతోనే అమరావతికి మహర్దశ - సయ్యద్ మెహతాజ్ బేగం

## -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి

రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ప్రజా వేదికను కూల్చడంతో మొదలుపెట్టిన జగన్మోహన్ రెడ్డి పాలన ఇవాళ అదే ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేశారు. నిరంకుశత్వం, రౌడీయిజం, అణచివేత, వీటిని అవలంబించిన ఏ నాయకుడు చరిత్రలో బాగుపడినట్లు దాఖలాలు లేవు. ప్రజలు ఎన్నుకునింది రాజ్యాంగబద్ధంగా పాలించడానికి తప్ప నిరంకుశత్వంతో కాదు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న అమరావతిని పక్కనపెట్టి మూడు రాజధానులు అని మూడుముక్కలాటలాడిన జగన్మోహన్ రెడ్డిని ఇవాళ అదే ప్రజలు ధిక్కరించారు, రివర్స్ స్టాండరింగ్ పేరుతో సాఫీగా సాగుతున్న పోలవరం పనులను మధ్యలో ఆపేసి అది పూర్తవకుండా అడ్డుపడిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదే, అప్పులు చేసి రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి నెట్టిన ఘనత కూడా వైసిపి ప్రభుత్వానిదే. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి నుంచి అభివృద్ధిని కోరుకున్నారు, కానీ అదే అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందివ్వడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారు.అది ఎంతవరకు చేరిందంటే పక్క రాష్ట్రాల వాళ్ళు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎగతాళి చేస్తూ రీల్స్ చేసేదాకా వచ్చింది. అభివృద్ధి అంటే అమ్మ ఒడి, ఆసరా పథకాలు అనుకున్నారు కాబట్టే, ఇవాళ అభివృద్ధి అంటే ఆంధ్ర రాష్ట్ర మహాబల దూరంలో ఉంది. ఆంధ్ర రాష్ట్రానికి తరలి రావాల్సిన పరిశ్రమలు ఐటి కంపెనీలు ఈ వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అవలంబించిన నిరంకుషత్వానికి భయపడి పక్క రాష్ట్రాలకు తరలిపోవడం మనమందరం చూసాం. వేల కోట్ల పెట్టుబడి పెట్టిన అమరావతి నగరాన్ని భూతల రాజ్యాంగ మార్చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ని దేశం మొత్తంలో నవ్వుల పాలు చేసింది ఈ వైసీపీ ప్రభుత్వం,మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలు గుంపు గుత్తగా ఓట్లు వేసి గెలిపిస్తే ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకపోగా ముస్లింల మీద ముస్లిం మహిళల మీద దాడులు హత్యలు జరుగుతుంటే అస్సలు నోరు కూడా



మెదపలేదు ముస్లిం సమాజానికి చెందిన ఆస్తులు ఆక్రమణకు గురవుతుంటే వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు వైసీపీ గూండాలు రౌడీలు ముస్లింల మీద దాడులు చేస్తుంటే వాళ్లని అదుపు చేయకపోగా నోరెత్తి ఒక్క మాట కూడా అనలేదు. మరి ముఖ్యంగా కర్నూలు అబ్దుల్ సలాం పలమనేరు కు చెందిన మిస్బా ఉదంతాలే ఉదాహరణలు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు బిజెపితో పొత్తు పెట్టుకున్నా కూడా నారా చంద్రబాబునాయుడు ఆదర్శాలు ఆయన సెక్యులర్ భావజాలాన్ని బలంగా నమ్మిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లింలు ఈసారి జగన్మోహన్ రెడ్డి వస్తే తమకు ఎటువంటి అభివృద్ధి జరగదు అని గ్రహించి 2024 ఎన్నికల్లో గుంపు గుత్తగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించారు అని ఆమె తెలియజేశారు.

# వైయస్సార్ విగ్రహాన్ని తొలగించొద్దు

## -వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి





చెన్నూరు , సూర్యా వాస్తవం : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కొందరు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తొలగించమని వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం అందించడం బాధాకరమని వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి అన్నారు, గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఒకప్పుడు యోగి వేమన విశ్వవిద్యాలయం కడప జిల్లాకు వచ్చేందుకు ఎంతో కృషి చేయడంతో పాటు, విద్యా వ్యవస్థకు ఆయన చేసినటువంటి కృషి మరువలేనిదని ఆయన అన్నారు, అలాంటి మహానుభావునికి ఆనాడు పలాభిషేకం చేసిన యోగి విశ్వవిద్యాలయంలో నేడు ఆయన విగ్రహాన్ని తొలగించాలని కోరడం దుర్మార్గమని ఆయన అన్నారు, రాజకీయాలలో విద్యా వ్యవస్థను భ్రష్ట పట్టించే విధంగా ఉండరాదని, నేడు ఒక పార్టీ అధికారంలో ఉంటే, మరోసారి ఇంకో పార్టీ అధికారంలోకి రావడం సహజమని అలాంటి పరిస్థితులలో ఇలాంటి నాయకుల విగ్రహాలు కూల దోయాలని కోరడం సమంజసం కాదని ఆయన తెలిపారు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతోమంది విద్యార్థుల కల నెరవేర్చి వారి ఉన్నతాభివృద్ధికి దోహద్ద పడిన వ్యక్తని ఆయన కొనియాడారు, డాక్టర్ వైయస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నేడు మంచి మంచి పదవులలో హోదాలలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు, ఆయన విద్యా రంగానికి చేసినటువంటి కృషి చిరస్థాయిగా నిలిచిపోయాయని, అలాంటి వ్యక్తి విగ్రహాన్ని తొలగించాలాని కోరడం మానుకోవాలని ఆయన కోరారు..

# ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

హిందూపురం టౌన్ జూన్ 21(సూర్య వాస్తవం) : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 36, 37 వార్డ్ లోని అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ సంసిద్ధత లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి. యస్ ప్రాజెక్ట్ హిందూపురం సి. డి.పి.ఓ రెడ్డి రమణమ్మ, సూపెర్వైజర్లు శాంతి, అనిత, వార్డ్ కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి పాల్గొని మూడు సంవత్సరాలు నిండి కొత్తగా నమోదైన పిల్లలచేత సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి. డి.పి.ఓ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానిస్తూ వారికి ఆట పాటల ద్వారా విద్యను ఎలా అందిస్తారన్నది తెలియజేసారు. అలాగే వారి తల్లుల చేతుల మీదుగా పిల్లలకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. అలాగే వార్డ్ కౌన్సిలర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పక అంగన్వాడీ కేంద్రానికి పంపాలని అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సూపెర్వైజర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రతీ రోజు నిర్దిష్ట మెనూ ప్రకారం ఆకు కూరలు, కూరగాయలతో వండిన పౌష్టికఆహారాన్ని పిల్లలకు అందిస్తారని, అలాగే ప్రతీ రోజూ ఉడికించిన గుడ్డు, పాలను ప్రతీ పిల్లవాడికి అందజేస్తారని తెలియజేసారు. అనంతరం అంతర్జాతీయ యోగ





దినోత్సవం సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లల చేత యోగాసనాలు వేయించి, అలాగే వారి తల్లిదండ్రులకు యోగ ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. డి.పి.ఓ రెడ్డి రమణమ్మ, సూపెర్వైజర్లు శాంతి, అనిత, వార్డ్ కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అంతర్జాతీయ యోగా దినోత్సవం

## -పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట టౌన్ సూర్య వాస్తవం : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి యోగ ఆసనాలు వేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి మనిషికి శారీరక మానసిక సామర్థ్యాన్ని



పెంపొందించి మనిషికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేదే యోగ అని అన్నారు. యోగాసనాలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం సొంతం యోగ ప్రక్రియతోనే మానసిక వికాసం సాధ్యమని సమస్త ప్రపంచం విశ్వసించింది అని అన్నారు. అలాగే వసుదైవ కుటుంబం అని మనం అంటుంటాం వసుదైవ కుటుంబానికి యోగ అంటే ఒకే ప్రపంచం ఒకే కుటుంబం రూపంలో అందరి సంక్షేమం కోసం యోగా అందర్నీ ఏకం చేసే ముందుకు తీసుకువెళ్లడమే యోగాస్ఫూర్తి ఇది మన భారత దేశంలో జూన్ 21న ప్రారంభమై నేటికీ పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంతర్జాతీయంగా ఎన్నో దేశాల్లో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం మనందరికీ కూడా మంచి పరిణామం అని భారత దేశ కీర్తి ప్రతిష్టలు ఇది ఒక రకంగా పెంపొందించింది అనడానికి ఎలాంటి అతిశయోక్తి లేదు ప్రజలందరూ కూడా తమ నిత్యజీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకొని ప్రతిరోజు యోగా చేస్తే సూర్య నమస్కారాలు వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు రమణ మరియు జీకే నాగరాజు బిజెపి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి మండల ఉపాధ్యక్షులు కే సురేష్ బిజెపి నాయకులు వేణుగోపాల్ ఆచారి రమణ నాగేశ్వరరావు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## – పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట టౌన్ సూర్య వాస్తవం : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి యోగ ఆసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లా



డుతూ ప్రతి మనిషికి శారీరక మానసిక సామర్థ్యాన్ని పెంపొందించి మనిషికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేదే యోగ అని అన్నారు. యోగాసనాలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం సొంతం యోగ ప్రక్రియతోనే మానసిక వికాసం సాధ్యమని సమస్త ప్రపంచం విశ్వసించింది అని అన్నారు. అలాగే వసుదైవ కుటుంబం అని మనం అంటుంటాం వసుదైవ కుటుంబానికి యోగ అంటే ఒకే ప్రపంచం ఒకే కుటుంబం రూపంలో అందరి సంక్షేమం కోసం యోగా అందర్నీ ఏకం చేసే ముందుకు తీసుకువెళ్లడమే యోగాస్ఫూర్తి ఇది మన భారత దేశంలో జూన్ 21న ప్రారంభమై నేటికీ పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంతర్జాతీయంగా ఎన్నో దేశాల్లో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం మనందరికీ కూడా మంచి పరిణామం అని భారత దేశ కీర్తి ప్రతిష్టలు ఇది ఒక రకంగా పెంపొందించింది అనడానికి ఎలాంటి అతిశయోక్తి లేదు ప్రజలందరూ కూడా తమ నిత్యజీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకొని ప్రతిరోజు యోగా చేస్తే సూర్య నమస్కారాలు వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు రమణ మరియు జీకే నాగరాజు బిజెపి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి మండల ఉపాధ్యక్షులు కే సురేష్ బిజెపి నాయకులు వేణుగోపాల్ ఆచారి రమణ నాగేశ్వరరావు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# రాయలసీమ

## కడప, అనంతపురం, చిత్తూరు

# బద్వేల్ పట్టణంలో బీసీ భవనం ఏర్పాటు చేయాలి

## పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

## – ఆవాజ్ పట్టణ అధ్యక్షుడు సత్తార్



బద్వేల్, సూర్యా వాస్తవం: బద్వేల్ పట్టణంలో బీసీ భవనముతో పాటు పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని అవాజ్ పట్టణ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సత్తార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అవాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో బీసీలు 60వేల పైన ఉన్నారని, ఇంతమంది ఉన్నా బద్వేల్ పట్టణంలో ఒక బీసీ భవనం లేకపోవడం విచారించదగ్గ విషయమని, బీసీ లందరూ సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఉపయోగకరమనివారన్నారు. ప్రభుత్వాలు మారిన, అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజా సంఘాలుగా విన్నవించుకున్న పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని, ప్రస్తుత ప్రభుత్వ అయినా బీసీ భవనం స్థలం, అంబేద్కర్ పూలే స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బీసీ భవనం ఏర్పాటు చేయకపోతే బీసీలమంతా ఏకమై ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ ఉపాధ్యక్షుడు ఖాజా గౌస్, నాయకులు కె వి.రసూల్, రహీం నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసిన వాకచర్ల



రైల్వకోడూరు, సూర్యా వాస్తవం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరుని శుక్రవారం రైల్వే కోడూరు బిజెపి సీనియర్ నాయకులు వాకచర్ల సుబ్బారావు కలిసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి ఎం పి గా గెలిచిన సందర్భంగా ఆమెను అభినందించడానికి వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా పార్టీ కార్యాలయంలో పలువురు బిజెపి సీనియర్ నాయకులను కలిసి నట్లు సుబ్బారావు తెలిపారు.

# నేడు పులివెందులకు రానున్న మాజీ ముఖ్యమంత్రి వైయస జగన్

కడప బ్యూరో సూర్య వాస్తవం : కడప జిల్లా పులివెందుల నియోజకవర్గానికి వచ్చేందుకు రేపు ఉదయం ప్రత్యేక విమానంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆయన ఐదు రోజులపాటు పులివెందులలోనే గడపనున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పులివెందుల నియోజవర్గానికి రానున్నారు. ఆయన సీమ జిల్లాల వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి రావడం మాట తప్పడం తనకు చేత కాదని వైసీపీ నాయకులు అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేయనున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ గొట్టేలా, ప్రజల్లోనే ఉండేందుకు ఆయన ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్ష హోదాలో ఏం చేయాలన్న దానిపై ముఖ్య నేతలతో ఐదు రోజులపాటు సమావేశాన్ని నిర్వహించి మళ్లీ ఓదార్పు యాత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.



సూర్య
శనివారం 22-06-2024

# యోగాతో శారీరక, మానసిక వికాసం సాకారం అవుతుంది

- పకృతితో మమేకం, పరిపూర్ణ ఆరోగ్యం యోగతో సాధ్యం
- యోగాతో మానసిక ఒత్తిళ్ళ నుంచి విముక్తి లభిస్తుంది
- అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో డీఈవో శివ ప్రకాష్ రెడ్డి వెల్లడి

అన్నమయ్య, సూర్య వాస్తవం: యోగాతో శారీరక, మానసిక వికాసం సాకారం అవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాశ్ రెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 1200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డికి స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పూల బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన యోగ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరిస్తూ మనిషి వ్యక్తిత్వ వికాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. యోగాను జాతి, మత, కుల, లింగ బేధం, చిన్న, పెద్ద తేడా లేకుండా ఎవరైనా ఆచరించవచ్చున్నారు. హింస, ఘర్షణలతో సతమతమవుతున్న ప్రపంచ మానవులందరిని శాంతి మార్గంలో నడిపించడానికి యోగ దోహదపడుతుందన్నారు. భారత్ యోగాకు పుట్టినిల్లు అని, ఐదువేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి యోగ శాస్త్రానికి రూపకల్పన చేశాడన్నారు. యోగా, ప్రాణాయామం, విశ్రాంతి, మంచి ఆహారం మంచి ఆరోగ్యానికి మూలస్థంభాలని అన్నారు. మనిషి పకృతితో మమేకం కావడానికి, పరిపూర్ణ ఆరోగ్యానికి, మంచి భావనలు కలగడానికి, మానసిక ఒత్తిడిల నుంచి విముక్తి పొందడానికి యోగాసనాలు దోహద పడతాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు యోగాను దైనందిక జీవనంలో అంతర్లీనంగా చేసుకుంటామని ప్రతినభూనాలన్నారు. అనంతరం యోగ శిక్షకురాలు విజయలక్ష్మి సూక్ష్మ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, ప్రాణయామాలతో పాటు అనేక ఆసనాలను నిలబడి, కూర్చుని డీఈఓ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత చేయించారు. అనంతరం




అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు డీఈవో బహుమతులు అందజేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు తృతీయ సోపాన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, యోగ జిల్లా నోడల్ అధికారి జనార్ధన్, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, స్కౌట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, ట్రైనర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగ చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిది

## – ప్రభుత్వ వైద్యాధికారిణి పి.వికసిత

దువ్వూరు, సూర్య వాస్తవం : ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిణి పి. వికసిత పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి డాక్టర్ పి.వికసిత మాట్లాడుతూ శరీరమాధ్యం ఖలుధర్మసాధనం, జీవితంలో ఏది సాధించాలన్నా శారీరక ఆరోగ్యం అనేది చాలా ముఖ్యం. అటువంటి ఆరోగ్యాన్ని సంపూర్ణంగా అందించేదే యోగ. కేవలం శారీరక ఆరోగ్యము మాత్రమే కాక మానసిక ప్రశాంతత, సాంఘిక అభివృద్ధి, ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా యోగ ద్వారా పొందవచ్చు.ఆసనాలు, పరిశుద్ధ క్రియలు, ప్రాణాయామాలు, బంధాలు, ముద్రలు,విశ్రాంతి పద్ధతులు, ధ్యానం మొదలగు యోగ ప్రక్రియలు అన్నీ అట్టి సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడతాయి.ప్రతి వ్యక్తి తన జీవితంలో కుమారునిగా, సోదరునిగా, మిత్రునిగా, భర్తగా, ఉద్యోగిగా, తండ్రిగా, మామగారిగా మొదలగు అనేక పాత్రలు పోషించవలసి వస్తుంది.ఆయా పాత్రలన్నింటినీ కూడా నైపుణ్యంగా నిర్వర్తించగలిగే శక్తి సామర్థ్యాలు యోగ, ధ్యానం వలననే కలుగుతాయి. కనుక అట్టి సంపూర్ణ వ్యక్తిత్వం పొందటం ద్వారా వ్యక్తి తాను ఆనందంగా జీవించడమే కాక, సమాజంలో ప్రతి వ్యక్తి కూడా ఆనందంగా జీవించడానికి ఒక పౌరునిగా కూడా తన పాత్రను చక్కగా పోషించగలడు. తద్వారా వ్యక్తి శాంతియే కాక ప్రపంచ శాంతికి కూడా యోగము సహకరిస్తుంది. అందరికీ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు. కార్యక్రమంలో దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- సామూహిక యోగాసనాల నిర్వహణ...
- ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీలు



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : అనంతపురం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఆయూష్ విభాగం, జిల్లా పోలీసుశాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , జిల్లా ఎస్పీ గౌతమిసాలి పాల్గొన్నారు. చిన్ముద్ర, జ్ఞానముద్ర, నమస్కార ముద్ర, ప్రార్థనలతో ప్రారంభించి పలు యోగాసనాలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛేర్మన్ గిరిజమ్మ, జడ్పీ సి.ఇ.ఓ మైఖోమ్ నిదియ దేవి, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘ స్వరూప్ అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ఆర్డీఓ గ్రంథి వెంకటేష్, డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆయుష్ విభాగం డాక్టర్ తిరుపతి నాయుడు, బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంస్థానిక శాఖ నిర్వాహకులు, పలువురు సి.ఐ.లు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# దివ్యాంగుల పెన్షన్ పెంచడం సంతోషం




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచడం ఎంతో సంతోషకరమని ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సొసైటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దివ్యాంగుల తరపున ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు, రషీద్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారము సామాజిక పింఛన్లు మరియు దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి 6000 చేస్తానని హామీ ఇచ్చి జులై నెలలో దివ్యాంగుల కు 6000 పెన్షన్‌తో పాటు మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం 15 వేల రూపాయలు, వృద్ధులు వితంతువులకు 4000 పింఛను మరియు బకాయిలు 3000 కలిపి రు.7,000 ఇవ్వడం జరుగుతుందని, దివ్యాంగుల పెన్షన్ పెంపు ఫైళ్ళపై సంతకం పెట్టి జీవో కూడా విడుదల చేయడం జరిగిందని దీనివలన దివ్యాంగుల కుటుంబాలతో పాటు వృద్దులు, వితంతువుల కుటుంబాలు కూడా చాలా సంతోషంగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దివ్యాంగుల ఉద్యోగాలలో రిజర్వేషన్లనన నాలుగు శాతం నుంచి ఐదు శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ఈ సందర్భంగా దివ్యాంగులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచున్నామని తెలిపారు. మ్యారేజ్ ఫండ్స్ కూడా ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్ ఒక రూపాయి కూడా పెంచలేదని, ఆ మూడు వేల రూపాయలు కూడా టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ ఉపాధ్యక్షులు కాజాముద్దీన్, నారాయణ, వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ బీట్ల పునర్విభజనకు ప్రతిపాదనలు

## – సిద్దవటం రేంజర్ కళావతి



సిద్దవటం సూర్య వాస్తవం : దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న అటవీశాఖ బీట్ల పునర్విభజన కొరకు సిద్దవటం రేంజిలో ఉన్న 2 సెక్షన్లు, 7 బీట్లు ఉన్నాయన్నారు. బీట్ల విస్తీరణం ఎక్కువగా ఉండటంతో 6 సెక్షన్లను, 23 బీట్లను పునర్విభజన చేసేందుకు ఉన్నతాధి కారులకు ప్రతిపాధనలను పంపామని సిద్దవటం రేంజర్ బి. కళావతి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో బీట్ల విస్తీర్ణం అధికంగా ఉండటం చేత సిబ్బందిపై పని ఒత్తిడిని తగ్గించేందుకు, అడవులను సంవర్ధంగా కాపాడటానికి, అదనంగా సామాజిక వనరులను అభివృద్ధి చేస్తూ ఉన్న అటవీ ప్రాంతంను భూఆక్రమణలు జరగకుండా నివారించడమే గాకుండా రాబోవు తరాల వారికి ఒక మంచి స్వచ్ఛమైన పర్యాటకాన్ని అందించడమే ధ్యేయంగా కసరత్తు జరగనుందన్నారు. బీట్ల పునర్విభజన జరిగితే ఎర్రచందనం, వన్యాప్రాణులను కాపాడటం సులభ తరమౌతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం బీటు అధికారి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## –కడప ఆర్డీఓ మధుసూదన్




కడప, సూర్య వాస్తవం: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కడప ఆర్డీఓ జి. ఆర్ మధుసూదన్ హెచ్చరించారు. కడప ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా సిద్దవటం, ఒంటిమిట్ట, కడప, చెన్నూరు, వల్లూరు, తదితర సచివాలయాల్లో రెవిన్యూ, పోలీస్, మైన్స్ అండ్ జియాలాజీ శాఖల అధికారుల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లె ఇసుక రీచ్‌లో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తుండడంతో కడప డివిజన్ పరిధిలోని అన్ని సచివాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు.

# కార్యకర్తలతో సమావేశమైన ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న



పోరుమామిళ్ల సూర్య వాస్తవం( జూన్ 21 ): పోరుమామిళ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులతో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికలలో పార్టీ కోసం కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. నియోజకవర్గ సమస్యలు అన్నిటిని కూడా పరిష్కరించే దానికోసం అయన ఎప్పుడు ముందుగా ఉంటానని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నగిరి భైరప్రసాద్, ఇమామ్ హుస్సేన్, కల్వకురి రమణ, మస్తాన్, ఎమ్ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఎంబడి ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

వీరబల్లి , సూర్య వాస్తవం: సనిపాయ రేంజ్ ఆఫీసర్ వై. చంద్ర శేఖర్ రెడ్డి ముందస్తు సమాచారం మేరకు సానిపాయ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలోశుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో సానిపాయ రేంజ్ సానిపాయ సెక్షన్ పరిధిలో కాల్వు బండలు దగ్గర అక్రమంగా ఎర్ర చందనం దుంగలను రవాణా కు సిద్దం చేస్తుండగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని97 కేజీలు గల 6 ఎర్ర చందనం దుంగలను అలాగే తమిళ నాడు రాష్ట్రం తిరువన్నామలై జిల్లాకు చెందిన 1.ఏ . ప్రశాంత్ /తండ్రి ఆనంద్ కన్నాన్ 2. యస్ సీలంబరసన్ తండ్రి /శంకర్ 3. యం. శక్తివేల్ తండ్రి /మురుగన్ అనే ముగ్గురు ముద్దాయి లతో పాటు ఏ పి 03ఎ సి 2364 అనే నెంబర్ గల యమహా యాప్జడ్ఎస్ మోటార్ సైకిల్ ను సీజ్ చేసి ముద్దాయి లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వీరంతా తిరువన్నమలై జిల్లాకు చెందినవారుగా సీ జ్ చేసిన దుంగల విలువరూ.. 45314 అని సానిపాయ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. ఈ కుంబింగ్లో సానిపాయ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ బాబు ఎఫ్ బి వో లు బి. లీలశ్రీహరి, అనిల్ కుమార్ ఎస్ ఎం సునీర్ బాష, బి. లక్ష్మి ప్రసన్న, అంజనా స్వాతి మరియు బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్స్ పాల్గొన్నారు.



# సినిమా

## కల్కి చిత్రానికి సెన్సార్ పూర్తి




ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పడుకోణె, దిషా పటాని లాంటి నటీనటులు నటించిన 'కల్కి 2898 ఏడి' సినిమా ఈనెల 27న విడుదల వుతున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ ఈ సినిమాకి దర్శకుడు. ఇది ఒక సైన్స్ ఫిక్షన్ కథ అని ముందే చెప్పారు. ద్వాపర యుగం అయిన తరువాత, కలియుగం తరువాత కొన్ని సంవత్సరాలు ఇలా మూడు ప్రదేశాల్లో జరిగియే కథలు చూపించటానికి ప్రయత్నం చేశారు దర్శకుడు. వాటికే కాంప్లెక్స్, కాశీ, శంబాలా అని ఇలా మూడు పేర్లు పెట్టి ఈ మూడు పట్టణాల్లో జరిగే సంఘటనలు చూపించినట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా సెన్సారు కార్యక్రమాలు హైదరాబాదులో పూర్తయ్యాయి అని తెలుస్తోంది. ఈ సినిమాకి ముందుగా వాయిస్ ఓవర్‌లో డిస్క్రిమినేషన్ ఇవ్వవలసిందిగా సెన్సారు సభ్యులు కోరినట్టుగా తెలిసింది. ఈ సినిమా కల్పిత కథ అని సెన్సారు సభ్యులు వెయ్యమన్నారు అని తెలిసింది. అలాగే ఈ కథలో సినిమా కోసం సినిమా లిబర్టీ తీసుకున్నారని, అంతేకానీ ఏ మతాన్ని కించపరచాలని ఉద్దేశం తమకి లేదని కూడా వెయ్యమన్నట్టుగా సినిమా చూసిన సెన్సార్ సభ్యులు చెప్పినట్టుగా తెలిసింది. అలాగే ఎక్కువగా కట్స్ ఏమీ లేకుండానే ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టుగా తెలిసింది. సర్టిఫికెట్ లో ఈ సినిమా నిడివి 180 నిమిషాల 56 సెకండ్స్ వున్నట్టుగా తెలిసింది. 180 నిముషాలు అంటే మూడు గంటల పాటు ఈ సినిమా ఉంటుంది.ఇది ప్రభాస్ సినిమాలు అన్నిటికన్నా చాలా ఎక్కువ నిడివి వున్న సినిమా అని తెలుస్తోంది. ప్రభాస్ ముందు సినిమా 'ఆదిపురుష్' నిడివి 179 నిముషాలు ఉంటే, ప్రభాస్ ఇంకో సినిమా 'సలార్' సినిమా నిడివి 175 నిముషాలు ఉంటుంది. ఇంకో సినిమా 'సాహో' కూడా 171 నిముషాల నిడివి వుంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలు కూడా వరసగా 159, 168 నిముషాల నిడివి ఉంటుంది.

## ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా రజనీకాంత్




తమిళ సూపర్ స్టార్ రజినీ కాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో 'కూలీ' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుండి ఒక చిన్న ప్రచార వీడియోని కూడా ఆమధ్య ఒకటి విడుదల చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఎటువంటి పాత్ర చెయ్యబోతున్నారు అనే విషయంపై లీక్ అయింది. ఆ లీకైన సమాచారం ప్రకారం రజినీ కాంత్ ఈ సినిమాలో ఒక ఎన్ కౌంటర్ స్పెషలిస్టు పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. ఆసక్తికరం ఏంటంటే రజినీకాంత్ ఇంకో సినిమా 'వెట్టయ్యాన్' లో కూడా పోలీసు పాత్రలోనే రజినీకాంత్ కనపడనున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే, రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ సినిమాలో మలయాళం సూపర్ స్టార్ ఫహాద్ ఫాజిల్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నారని తెలుస్తోంది. ఈ పాత్ర అనుకున్న వెంటనే ఫహాద్ అయితే బాగుంటారు అని అతనికి వెంటనే కథ చెప్పడం జరిగిందని, ఫహాద్ చెయ్యడానికి అంగీకరించారని తెలిసింది.ఈ సినిమాలో రజినీకాంత్ ఎన్ కౌంటర్ స్పెషలిస్టు అయితే, అతనికి ఒక ఆధునిక సాంకేతిక ప్రత్యేక అధికారిగా రజినీకాంత్ వెన్నంటే వుండే పాత్రలో ఫహాద్ కనిపించనున్నారని తెలుస్తోంది. కేవలం రజినీకాంత్ ఇందులో కథానాయకుడిగా చేస్తున్నారని, ఫహాద్ ఈ పాత్ర వొప్పుకున్నట్టుగా తెలిసింది. చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుందని కూడా తెలుస్తోంది. ఫహాద్ ప్రస్తుతం 'పుష్ప 2' సినిమా చిత్రీకరణలో వున్నారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ దర్శకుడు.సినిమాలో ఫహాద్ పోలీసు ఆఫీసరుగా కనిపించనున్నారు.

## మోడలింగ్‌లో సరికొత్త మెరుపులు నేర్పుతున్న మృణాల్..



మృణాల్ ఠాకూర్.. టాలీవుడ్ ప్రేక్షకులు ఈ ముద్దుగుమ్మను ఎంతగానో ఓన్ చేసుకున్నారు. తొలి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది ఈ చిన్నది. బాలీవుడ్ నుంచి వచ్చినప్పటికీ టాలీవుడ్ ప్రేక్షకులు ఈ చిన్నదాన్ని బాగా రిసీవ్ చేసుకున్నారు. మిగతా హీరోయిన్స్ లా బాలీవుడ్ నుంచి వచ్చి ఒకటి రెండు సినిమాల్లో నటించి మళ్లీ అక్కడికి చెక్కేయలేదు మృణాల్. టాలీవుడ్ లోనే ఆచి తూచి అడుగులేస్తోంది.


# ఆరోగ్యం

## థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్నారా.. ?



థైరాయిడ్ తో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఇక్కడ ఒక మంచి విషయం ఏమిటంటే ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులతో మీరు థైరాయిడ్ పనితీరును మెరుగుపరచవచ్చు. థైరాయిడ్‌తో బాధపడే స్త్రీలు వాటిని ఆహారంలో భాగంగా చేసుకుం టే మంచి ఫలితం ఉంటుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని ఆహారాలను ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో, థైరాయిడ్ సమస్యలు మహిళల్లో చాలా సాధారణం అవుతున్నాయి. ఇది తీవ్రమైన జీవనశైలి వ్యాధి, ఇది చాలా కాలంగా సరైన ఆహారం, నిశ్చల జీవనశైలిని అనుసరించడం వల్ల మహిళల్లో కనిపిస్తుంది. నిజానికి, థైరాయిడ్ అనేది మన మెడపై ఉన్న ఒక చిన్న గ్రంథి, దీని ఆకారం సీతాకోకచి లుకలా ఉంటుంది. కొన్ని ముఖ్యమైన హార్మోన్ల ఉత్పత్తిలో ఈ గ్రంథి చాలా కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంధి సరిగ్గా పని చేయనప్పుడు, అది తగినంత హార్మోన్లను విడుదల చేయదు. దీని వలన జీవక్రియ మందగిస్తుంది. లేదా వేగవంతం అవు తుంది. శరీరంలోని ఇతర హార్మోన్ల ఉత్పత్తిలో జీవక్రియ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ పనితీరు సరిగా లేకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. దీని కారణంగా మహిళలు క్రమం తప్పకుండా పీరియడ్స్, తీవ్రమైన నొప్పి, తిమ్మిరి, వంధ్యత్వం, అనేక ఇతర తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఒక మంచి విషయం ఏమిటంటే ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులతో మీరు థైరాయిడ్ పనితీరును మెరుగు పరచవచ్చు. థైరాయిడ్‌తో బాధపడే స్త్రీలు వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరు గుపరచడంలో సహాయపడే కొన్ని ఆహారాలను ఇక్కడ తెలుసుకుందాం.. మాంసకృత్తులు, కాల్షియం, విటమిన్ బి, అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న మజ్జిగ ప్రేగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన ప్రోబయోటిక్. ఇది ప్రేగులలో మం చి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడు తుంది. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ జ్యూస్‌లో విటమిన్ ఎ, బి, సి, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు లైకోపీన్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల థైరాయిడ్ గ్రంధికి అవసరమైన పోషణ అందుతుంది. దాని పనితీరు మెరుగుపడుతుంది. ఆకుకూరల రసంలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో చాలా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని రక్తహీనత తొలగిపోయి రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా, అవి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో, లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన, చాలా ప్రయోజనకర మైన పానీయం. ఇది ప్రతిరోజూ పసుపు తాగాలని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న పానీయం థైరాయిడ్ గ్రంథి వాపును తగ్గిస్తుంది.

## పరగడుపున బొప్పాయి తింటే శరీరంలో జరిగేది ఇదే!



పండ్లలో ఆహారంగా తీసుకునే వాటిల్లో బొప్పాయి కూడా ఒకటి. అన్ని రకాల సీజన్లలో కూడా బొప్పాయి లభిస్తుంది. బొప్పాయి తీసుకోవడం వల్ల కేవలం శరీరానికే కాకుండా అందానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. బొప్పాయి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఏ సీజన్‌లో తీసుకున్నా బాడీ డీహైడ్రేట్ కాకుండా.. హైడ్రేషన్‌గా ఉంచుతుంది. బొప్పాయితో ఒక్కటేంటి చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయి. అందాన్ని పెంచడంలో బొప్పాయి ముఖ్య పాత్ర పోషిస్తుంది. గుండె సమస్యలను, బరువును తగ్గించడంలో బొప్పాయి చాలా హెల్ప్ చేస్తుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్న పపాయను ఉదయం ఖాళీ కడుపుతో తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారు. అలసట అనేది దరి చేరదు. బొప్పాయిలో ఉండే పోషకాలు రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంచేందుకు హెల్ప్ చేస్తుంది. ఎక్కువగా అలసట, నీరసానికి గురి అవుతున్నవారు బొప్పాయి తింటే మంచి ఫలితాలు ఉంటాయి. బొప్పాయి తినడం వల్ల కేవలం శరీర ఆరోగ్యాలే కాదు చర్మ ఆరోగ్యం కూడా పెరుగుతుంది. బొప్పాయితో ఇప్పటికే మనం చాలా రకాల ఫేస్ ప్యాక్‌ల గురించి తెలుసుకున్నాం. బొప్పాయిని చర్మంపై రాసుకోవడం వల్ల.. స్కిన్ సాఫ్ట్‌గా, కాంతివంతంగా తయారవుతుంది. బొప్పాయి తిన్నా కూడా చర్మ ఆరోగ్యం అనేది మెరుగు పడుతుంది. కేవలం చర్మం మాత్రమే కాకుండా.. జుట్టు కూడా షైనీగా తయారవుతుంది. ఈ పండును మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల ముఖ్యంగా వృద్ధాప్య ఛాయలు అనేవి దరి చేరకుండా ఉంటాయి.బొప్పాయిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, కెరోటనాయిడ్లు ఉంటాయి. ఇవి చర్మంపై ఉండే ఇన్ ఫ్లమేషన్‌ను తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. శరీరంలో ఇమ్యూనిటీ వ్యవస్థను బల పరుస్తుంది. దీంతో వైరస్, ఇన్ ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుతుంది. బొప్పాయి తినడం వల్ల గుండె పని తీరు మెరుగు పడుతుంది. బొప్పాయిలో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయ పడుతుంది. రక్త పోటు అదుపులో ఉంటుంది. ఎముకలు కూడా బలంగా, దృఢంగా తయారవుతాయి. జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

# క్రీడలు

## షమీతో సానియా పెళ్లి వార్తలు.. స్పందించిన టెన్నిస్ స్టార్ తండ్రి



భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా మరోసారి వార్తల్లో నిలిచారు. పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌తో ఇటీవలే వివాహబంధానికి ముగింపు పలికిన ఆమె మళ్లీ పెళ్లి చేసుకోనున్నట్లు కొంతకాలంగా వదంతులు వినిపిస్తున్నాయి. టీమ్ఇండియా క్రికెటర్ మహమ్మద్ షమీని సానియా పెళ్లాడనున్నారని వాటి సారాంశం. వీటిపై టెన్నిస్ స్టార్ తండ్రి ఇమ్రాన్ మీర్జా తాజాగా స్పందించారు. "ఇవన్నీ చెత్త వార్తలు. సానియా కనీసం అతడిని(షమీ) కలవనేలేదు" అంటూ ఊహాగానాలను కొట్టిపారేశారు. పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్‌ను సానియా 2010లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. అయితే ఈ ఏడాది జనవరిలో షోయబ్ మరో అమ్మాయిని వివాహం చేసుకోవడంతో వీరిద్దరూ విడిపోయినట్లు స్పష్టమైంది. అంతకు కొన్ని నెలల కిందటే వీరు విడాకులు తీసుకున్నట్లు సానియా కుటుంబం ప్రకటించింది. దీనిపై ఈ టెన్నిస్ స్టార్ నేరుగా స్పందించనప్పటికీ.. ఇటీవల హజ్ యాత్రకు వెళ్తూ ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. ఈ యాత్రతో తన జీవితంలో మార్పు వస్తుందని ఆశిస్తున్నానని, బలమైన వ్యక్తిగా తిరిగొస్తానని ఆమె రాసుకొచ్చారు. దీంతో తన వైవాహిక జీవితాన్ని ఉద్దేశిస్తూనే ఆమె పోస్ట్ పెట్టారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, షమీ 2014లో హసీన్ జహాన్‌ను వివాహం చేసుకున్నారు. కొన్నేళ్లుగా వీరి మధ్య తీవ్ర స్థాయిలో మనస్పర్థలు రావడంతో ప్రస్తుతం ఇద్దరూ విడివిడిగా ఉంటున్నారు. వీరి విడాకుల కేసుపై న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది.

## బుమ్రాకు ఫ్రీహ్యాండ్..బౌలింగ్ కోచ్ కూడా జోక్యం చేసుకోడు



టీ20 ప్రపంచకప్‌లో ప్రత్యర్థి జట్లను వణికి స్తున్న బౌలర్ బుమ్రా. ప్రతి మ్యాచ్‌లో భారత్‌కు వెన్నెముకలా ఉండి విజయాన్ని అందిస్తు న్నాడు. జట్టులో కూడా అతడి ప్రణాళికలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చేశారు. ఈ విషయాన్ని సహచరుడు అక్షర్ పటేల్ స్వయంగా వెల్లడించాడు. వాస్తవానికి బుమ్రా విషయంలో బౌలింగ్ కోచ్ కూడా పెద్దగా జోక్యం చేసుకోడంట.. స్వేచ్ఛగా ఈ పేసర్ తన వ్యూహాలను అమలుచేస్తాడట. అఫ్గాన్‌తో మ్యాచ్ అనంతరం అక్షర్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ బుమ్రా విషయంలో జట్టు ఓ ప్రత్యేక వైఖరిని అవలంభిస్తోందని పేర్కొన్నారు. అతడికి మ్యాచ్‌పై స్పష్టమైన అవగాహన ఉంటుందని.. ఎప్పుడు ఏం చేయాలో తెలుసునని పేర్కొన్నాడు. "బుమ్రా బౌలింగ్ గురించి జట్టులో ఎవరూ పెద్దగా మాట్లాడరు. ఎప్పుడు ఏం చేయాలో.. ఏం చేయకూడదో అతడికి బాగా తెలుసు. బౌలింగ్ కోచ్ కూడా ఎక్కువ ఇన్‌పుట్‌లు ఇచ్చి అతడిని అనవసరమైన గందరగోళానికి గురిచేయడు. బాగా ఆడుతున్నావు అని మాత్రమే చెబుతాడు. ప్లానింగ్ సమయంలో కూడా నీ

## రోహిత్ శర్మ ఔట్.. అది బలహీనత కాదు: గావస్కర్

టీ20 ప్రపంచ కప్ సూపర్-8 పోరును భారత్ ఘనంగా ప్రారంభించింది. అఫ్గానిస్థాన్‌ను ఓడించింది. అయితే, టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కేవలం 8 పరుగులకే పెవిలియన్‌కు చేరి నిరాశపరిచాడు. అఫ్గాన్ బౌలర్ ఫరూఖి బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి మిడాన్‌లో దొరికిపోయాడు. తొలి ఓవర్ నుంచే పేస్ బౌలింగ్‌లో ఇబ్బందిపడినట్లు అనిపించాడు. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించినా కుదరలేదు. ఈ క్రమంలో రోహిత్ ఆటతీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "రోహిత్ శర్మ ఎంతో అనుభవం కలిగిన క్రికెటర్. ఎలా ఆడాలనేది అతడికి తెలుసు. శైలిని మార్చుకోవాలని చెప్పడం సరైంది కాదు. బౌలర్‌ను బట్టి అక్కడ ఆడాల్సి ఉంటుంది. కొన్నిసార్లు దూకుడుగా వెళ్లినా వికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి. ఆఫ్‌సైడ్ వేసినా లెగ్‌సైడ్ ఆడుతున్నాడంటే కారణం ఉండొచ్చు. రోహిత్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టన్నుల కొద్దీ పరుగులు చేశాడు. ఏదొక సమయంలో బ్యాటర్ ఔట్ కావాల్సిందే. అలాగని ఆఫ్‌స్టంప్ ఆవల వేసిన బంతిని ఆడే క్రమంలో పెవిలియన్‌కు చేరితే దానిని బలహీనతగా భావించక్కర్లేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగులు చేసి.. 30 లేదా 40 సార్లు ఆఫ్‌స్టంప్ బంతులను ఆడుతూ ఔటైనా సరే ఆందోళన అవసరం లేదు" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.



# జగన్‌ను ఇప్పుడు ఎవరు ఓదార్చాలి : ఎమ్మెల్యే రఘురామ

అమరావతి,జూన్ 21 (సూర్య వాస్తవం) : : మాజీ సీఎం జగన్ గురించి ఆయన ఎక్కువగా ఊహించుకుంటున్నారని.. ఆయనకు అంత సీన్ లేదని మొన్నటి ఎన్నికల్లో తెలిసిపోయిందని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణం రాజు వ్యంగ్యస్త్రాలు గుప్పించారు. జగన్ ఓదార్పు యాత్ర ఎందుకని.. ఆయన ఎవర్నీ ఓదారుస్తారని.. ఆయననే ప్రజలు ఓదర్చాలని ఎద్దేవా చేశారు. వైసీపీ కార్యకర్తలపై దాడులు, అధికారులను బదిలీ చేస్తున్నారని జగన్ అంటున్నారని... కార్యకర్తలపై ఒకటి రెండు చోట్ల దాడులు జరిగాయని అంటున్నారని.. అది వ్యక్తిగత కక్షలు కానీ పార్టీ విబేధాలు కాదని స్పష్టం చేశారు. జగన్ ఎందుకో తెగ బాధపడి పోతున్నారని దెప్పిపొడిచారు. మరి ముగ్గురు టీడీపీ కార్యకర్తలను ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ మూకలు చంపేశారని మండిపడ్డారు. మరి దానికీ జగన్ ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ఆయన చేసినట్టు అంత అధ్వానమైన పరిపాలన చేయరని మండిపడ్డారు. మరి వైసీపీ హయాంలో చేసిన దాడులు, హక్కులు హననం ఇంకా ఎప్పుడు జరగదని చెప్పారు. తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారికి ఇంకా పూర్తి శిక్ష పడలేదని అన్నారు. ఆయనకు ఏడేళ్లు కఠిన కారాగార శిక్ష పడాలని... అప్పుడే ఆ అధికారికి శిక్ష పడినట్టు అవుతుందని చెప్పుకొచ్చారు జగన్ దెబ్బకు ఆర్థికంగా మూడేళ్లు పూర్తి అధ్వాన్నంగా ఉందని విమర్శలు చేశారు. మరో మూడేళ్లు కోలుకునే పరిస్థితి లేదని అన్నారు. అందుకనే నియోజకవర్గంలో స్వచ్ఛందంగా పనులు చేపట్టేందుకు విరాళాలు అడిగానని చెప్పారు. ప్రజల్లో ఎన్డీఏ పాలనపై మంచి స్పందన కనిపిస్తుందని అన్నారు. ఐదేళ్లు ఆయన ఎలా కళ్లు మూసుకుని తెరుస్తారో ఆయనకే తెలియాలని రఘురామ చెప్పారు.

# జగన్ వ్యాఖ్యలపై మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫైర్



విజయవాడ జూన్ 21 (సూర్య వాస్తవం) : వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు సింగిల్ డిజిట్ వస్తుందని వైకాపా నేతల సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని దోపిడీ చేశారని, దీన్ని సహించలేక ప్రజలు తగిన తీర్పు ఇచ్చారన్నారు. జగన్ చేసిన అరాచక పాలనకు ఫలితాన్ని త్వరలో అనుభవించి తీరుతారన్నారు. అక్రమాస్తుల కేసు విచారణలో కోర్టు మెట్లెక్కేందుకు ఆయన సిద్ధంగా ఉండాలన్నారు. లిక్కర్‌లోనే రూ.లక్షల కోట్లు దోపిడీ చేశారని, ల్యాండ్, మైనింగ్ మాఫియాతో వేల కోట్లు అక్రమంగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. సర్వేపల్లిలోనే దాదాపు వెయ్యి ఎకరాల భూమి కాజేశారన్నారు. రాష్ట్రాన్ని ప్రైవేటు ఎస్టేట్‌లా మార్చుకోవాలని చూశారని, దీనికోసం గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రానికి చాలా నష్టం చేశారని సోమిరెడ్డి అన్నారు. దుర్మార్గాలు చేసిన వారిని ఎన్నికల్లో ప్రజలు సంహరించారని, జగన్ వైఫల్యం వల్లే అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌కు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రజలు తమకు అవకాశం ఇచ్చారని బాధ్యతగా పాలిస్తామన్నారు.






IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.